ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయం చిత్తూరులో మే 8వ తేదీ నుండి జూన్ 11 వరకు వేసవి శిక్షణా శిబిరం నిర్వహించడమైనది. ఈ వేసవి శిక్షణా శిబిరం నందు విద్యార్థులకు యోగా స్పోకెన్ ఇంగ్లీష్ ఇంగ్లీష్ గ్రామర్, డాన్స్, డ్రాయింగ్, మ్యాథ్స్, నాటికలు, బొమ్మలు వేయడం కథలు చెప్పడం సుమతీ శతకం వేమన పద్యాలు, జనరల్ నాలెడ్జ్ చెప్పడం జరిగింది. గ్రంథాలయంలో 25మంది విద్యార్థులు సభ్యులుగా చేరారు. ఆదివారం వేసవి శిక్షణా శిబిరంలో జాతీయ గీతంతో ముగిసినది. గ్రంథాలయాధికారులు లలిత, గజేంద్రబాబు, సుల్తానుభాను, పూర్ణిమ, సరస్వతి, శిరీష, లవకుమార్‌పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల పేరుతో..

కార్మిక చట్టాల హరణ

మోడీ ప్రతిపాదనలకు జగన్ హుజూర్ - సిఐటియు అఖిలభారత కార్యదర్శి కరిమలయన్



వేదికపై మాట్లాడుతున్న సిఐటియు అఖిలభారత కార్యదర్శి కరిమలయన్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: దేశంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయటానికి మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ప్రతిపాదించిందని, వీటి అమలుకు జగన్ ప్రభుత్వం తహతహలాడుతోందని సిఐటియు అఖిలభారత కార్యదర్శి కరిమలయన్ అన్నారు. సిఐటియు రాష్ట్ర తరగతులలో రెండవ రోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లేబర్ కోడ్‌లు, కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. స్థానిక న్యూబాలాజీ కాలనీలో సిఐటియు తరగతులకు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కరిమలయన్ మాట్లాడుతూ అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగించేందుకు సంఘటిత రంగంలోని కార్మికోద్యమాలను బలహీనపరిచేందుకు ఒక పథకం ప్రకారం మోడీ ప్రభుత్వం కార్మికచట్టాలను నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. జాతీయోద్యమ వారసత్వంతో అనేక పోరాటాల ఫలితంగా ఏర్పరచుకున్న కార్మిక చట్టాలను ఒక కలం పోటుతో బలహీనపరచాలని మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఈ ప్రతిపాదనలను వ్యతిరేకించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని బలపరచటం శోచనీయమని అన్నారు. ఏపీలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోడీ విధానాలను బలపరచడంలో ముందు పీఠిన ఉందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేపట్టాలని ఐక్య కార్మిక ఉద్యమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం సిఐటియు ఉద్యమం విస్తరణ అనే అంశంపై సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ప్రసంగించారు. రాష్ట్రంలో సీఐటీయు బలపడడం ద్వారా కార్మికోద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని ఈ వైఖరిని సిఐటియు రాష్ట్రంలో సమర్థవంతంగా ఎదుర్కొంటున్నదని గుర్తు చేశారు. స్కీం వర్కర్లపై టీటీడీ కాంట్రాక్టు కార్మికులపై విశాఖ ఉక్కు ఉద్యమంపై అదేపనిగా దుష్ప్రచారానికి పాల్పడుతూ దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రానున్న కాలంలో మరిన్ని ఉద్యమాలు చేపట్టాలని మిలిటెంట్ పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

శిక్షణా తరగుతుల్లో సిఐటియు ప్రతినిధులు



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

పాల లారీని ఢీకొన్న టెంపో..

ఐదుగురు దుర్మరణం

ఏడుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- పుత్తూరుటౌన్: వడమాలపేట మండలం, ఎస్‌విపురం టోల్‌ప్లాజా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. పుత్తూరు సిఐ సురేష్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం పుత్తూరులోని అంజేరమ్మ ఆలయానికి తిరుపతి నుంచి టెంపో వాహనంలో అమ్మవారి భక్తులు దర్శనార్థం వస్తుండగా టోల్ ప్లాజా నుంచి జాతీయ రహదారిలో వస్తున్న పాలడెయిరీని టిటిసి ట్రావెల్స్‌కు చెందిన టెంపో డ్రైవర్ నిర్లక్ష్యంగా రాంగ్‌రూట్‌లో తోలడం ఎదురుగా వస్తున్న పాల లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో పాల డెయిరీకి చెందిన వ్యాన్ డ్రైవర్ కె.శివకుమార్ (63), తిరుపతికి చెందిన గోపాలరాజకాలనీకి చెందిన గిరిజమ్మ (48), ఐరాల మండలం కలికిరి వారిపల్లికి చెందిన పి.రేవంత్ కుమార్ (26) అక్కడిక్కడే మరణించారు. కుప్పం మండలంకు చెందిన పిపి. అజయ్‌కుమార్ (25), పాకాల మండలం సిరామాపురంకి రేఖ(24) తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. క్షతగ్రాతులను రుయాకు తరలించగా చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.



ప్రమాదంలో ధ్వంసమైన టెంపో, ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

మొదటి ఘాట్‌లో టెంపో బోల్తా

భక్తులకు స్వల్ప గాయాలు

తిరుమల ఘాట్‌లో ప్రమాదాలకు అడ్డుకట్టపడటం లేదు. శ్రీవారి దర్శనార్థం వస్తున్న భక్తులు క్షతగాత్రులుగా వెళుతున్నారు. ఇటీవల ఓటెంపో బోల్తాపడి దాదాపు 12మంది గాయాలపాలైన ఘటన మరువకముందే ఆదివారం మరో టెంపో బోల్తాపడింది. ఈఘటనలో ఐదుగురు భక్తులు గాయపడ్డారు. చెన్నైకి చెందిన 12మందితో కూడిన భక్తబృందం శ్రీవారిని దర్శించుకునేందుకు టెంపో ట్రావెలర్ వాహనంలో శనివారం ఉదయం తిరుమలకు వచ్చారు. దర్శనం పూర్తిచేసుకుని ఆదివారం సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. ఈక్రమంలో మొదటి ఘాట్‌లోని నాల్గోమలుపు వద్ద వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రక్షణగోడను ఢీకొంది. వేగం అదుపుకాకపోవడంతో బోల్తాపడింది.

పదో మలుపు వద్ద మరో ప్రమాదం

మొదటిఘాట్‌లో టెంపో బోల్తాపడిన గంట వ్యవధిలోని పదో మలుపు వద్ద మరో టెంపో అదుపుతప్పి రక్షణ గోడను ఢీకొంది. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన 10మంది భక్తులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ రెండు ఘటనలు బ్రేక్ ఫెయిల్ కావడంతో జరిగినట్టు డ్రైవర్లు తెలిపారు. ఇటీవల కాలంలో టెంపో వాహనాలే అధికంగా ప్రమాదాలకు గురవుతుండటం గమనార్హం.

తిరుమల ఘాట్‌లో బోల్తా పడిన టెంపో

నాణ్యతగా

నాడు - నేడు పనులు

కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పాఠశాలలో చేపడుతున్న నాడు- నేడు పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఎన్‌బి.కాలనీ, వెంగళరావు కాలనీలోని పాఠశాలలో జరుగుతున్న మనబడి, నాడు -నేడు పనులను కమిషనర్ ఆదివారం తనిఖీ చేశారు. ఎన్‌బి.కాలనీ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మరుగుదొడ్లు, ఎలక్ట్రిఫికేషన్, ఇతర చిన్నపాటి రిపేరు పనులను పరిశీలించారు. నాడు -నేడులో భాగంగా చేపట్టిన పనులన్నీ దాదాపు పూర్తిగా వచ్చాయని, వాష్‌బేసిన్ పనులు సాయంత్రానికి పూర్తి చేయిస్తామని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు. పాఠశాలలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నందున అన్ని పనులు ఆదివారం సాయంత్రానికి పూర్తిచేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతగా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల హెచ్‌ఎం పర్యవేక్షించాలన్నారు. అనంతరం కమిషనర్ వెంగళరావు కాలనీలోని షణ్ముగానంద స్కూల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. వరండాలో జరుగుతున్న పనులను సాయంత్రానికి పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఈ వెంకట ప్రసాద్, డీఈ రమణ, పాఠశాల హెచ్‌ఎంలు, ఏఈలు, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనులను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

నేషనల్ హెల్త్ మిషన్

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు ఉద్యోగుల రాయలసీమ జిల్లాలు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప జిల్లాల సమావేశం లోకేష్‌బాబు అధ్యక్షతన తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ఏపి నేషనల్ హెల్త్‌మిషన్ కాంట్రాక్టు ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ చైర్మన్ దయామణి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను యథావిధిగా రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఉద్యోగుల సంఘం ప్రతినిధులతో జరిపిన చర్చల్లో ఒప్పందం మేరకు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 68 విడుదల చేసిందని, అయితే వెనువెంటనే జీతాలు తగ్గిస్తూ జీవో నెంబర్ 64ను ఇస్తూ తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉద్యోగులందరూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమానవేతనం మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని కోరారు. అలాగే నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల విధులు, నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నారని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నారని ఈ అంశాలపైన 14వ తారీకు జూన్ నెల ఒంగోలులో జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. నేషనల్ హెల్త్‌మిషన్ రాష్ట్ర జేఏసీ గౌరవాధ్యక్షులు ఏవి నాగేశ్వరావు మాట్లాడుతూ నేషనల్ హెల్త్‌మిషన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. న్యాయమైన హక్కుల సాధన కోసం అవసరమైతే ప్రత్యక్ష పోరాటానికి ఉద్యోగులు సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపి రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్, జిల్లా జేఏసీ చైర్మన్ మోయుద్దీన్, నాయకులు దేవరాజులు, ప్రభాకర్, నరసింహ, ఆరు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

సమావేశానికి హాజరైన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు

టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

భారతదేశంలో సుప్రసిద్ధ జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏలైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ లైఫ్) ప్రతిష్టాత్మకమైన యాన్యుటీ (గ్యారెంటీడ్ ఇన్‌కమ్ ఫర్ లైఫ్) ప్లాన్ కోసం అత్యంత శక్తివంతమైన వెర్షన్ టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్‌ను విడుదల చేసింది. ఈ నూతన వెర్షన్‌లో అత్యంత కీలకమైన అంశాలను మెరుగు పరిచారు. వీటిలో అత్యధిక యాన్యుటీరేట్లు, మరణ ప్రయోజనాలు వంటివి ఉండటం చేత వినియోగదారులు తమ గోల్డెన్ ఇయర్స్‌లో ఆర్థికంగా స్వేచ్ఛను, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందగలరని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సమిత్ ఉపాధ్యాయ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవితకాలం పెరగడం, పొదుపు స్థాయిలు తగ్గడం వల్ల దేశంలో రిటైర్‌మెంట్ ఆదాయం ఆందోళనగా మారింది. భారతదేశంలో రిటైర్‌మెంట్ పొదుపు 2050 నాటికి 85 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా. వినియోగదారులు కచ్చితంగా తమ రిటైర్‌మెంట్ తరువాత ఆర్థిక స్వేచ్ఛకు భరోసా కలిగి ఉండాలి. టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్ ప్లాన్, గ్యారెంటీడ్ ఇన్‌కమ్ అవకాశాలను అందించడంతో పాటుగా వినియోగదారులు తమ రిటైర్‌మెంట్ జీవితం కోసం తగినంతగా పొదుపు చేసుకునే అవకాశం అందిస్తుందన్నారు. భవిష్యత్ కోసం ప్రణాళికలు చేసుకునే వివాహితులు, మహిళలు, వ్యక్తులతో పాటుగా ఎస్‌ఎంఈ వినియోగదారులకు ఈప్లాన్ అత్యంత అనుకూలంగా ఉంటుందన్నారు. టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూర్ గ్యారెంటీ పెన్షన్ ప్లాన్ అత్యద్భుతమైన ఆర్థిక సాధనంగా మన లక్ష్య సాధనలో నిలుస్తుంది. ఈ ప్లాన్ మా వినియోగదారులకు వారు రిటైర్ కాకముందే తగినంతగా పొదుపు చేసుకునే అవకాశం అందిస్తుంది. జీతం ద్వారా అందుకునే ఆదాయం ఆగిన సమయంలో అది స్థిరమైన ఆదాయం అందిస్తుందని అన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖరీఫ్‌కు రైతన్నలు సన్నద్ధం

8,809 సబ్సిడీ మెట్రిక్ టన్నుల ఎరువులు

32 క్వింటాళ్ల వేరుశనగ పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ప్రభుత్వం నుండీ సబ్సిడీ వేరుశనగ, ఎరువులు పంపిణీ రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళి కృష్ణ తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు తమ పొలాలను దుక్కి చేసి సిద్ధం చేసుకుంటున్నారు. ముందస్తు వర్షాలతో వేరుశనగ సాగు ఆశాజనకంగా ఉంటుందని అంచనా వేస్తున్నాము. సబ్సిడీ ద్వారా సరఫరా చేసిన ఎరువులు, పురుగుమందులతో పాటు వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి. ఖరీఫ్ సాగు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1, 88,301 హెక్టార్లు కాగా ఇందులో చిత్తూరు 95701, తిరుపతి 24,865, అన్నమయ్య 67,735 హెకార్లుగా ఉందని ఈ ఏడాది ఖరీఫ్ సాగుపై రైతులు ఆసక్తి చూతున్నట్లు మురళి కృష్ణ తెలిపారు.

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి : ఈ క్రాఫ్ బుంకింగ్ పూర్తి చేశారా?

వ్యవసాయాధికారి: ఈక్రాప్ బుకింగ్‌పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది గ్రామాల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో 2022లో 2,69,751 మంది ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్నారు. ఇందులో చిత్తూరు జిల్లా 29,026 మంది రైతులు తమ పంటలకు ఈ క్రాప్ చేసుకోవడం జరిగింది.

ప్రజాశక్తి: డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలో ఎంత మంది ప్రయోజనం పొందారు?

వ్యవసాయాధికారి: ఈ పథకం ద్వారా 2022-23లో 4,39,167 రైతు కుటుంబాలు రైతు భరోసా ద్వారా ప్రయోజనం పొందారు. ఇందులో చిత్తూరు 2,23,092 మంది రైతులు, తిరుపతి 1,03,752మంది రైతులు, అన్నమయ్య జిల్లా 1,12,343 మంది రైతుల ఖాతాల్లో రూ.330.67 కోట్లు జమ చేయడం జరిగింది.

ప్రజాశక్తి: సున్నా వడ్డీ ఎంత మందికి పంపిణీ చేశారు?

వ్యవసాయాధికారి: 2021లో 48,395మంది రైతులకు ఉమ్మడి జిల్లాలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలో రూ. 62.24 కోట్లు వడ్డీ రాయితీ రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

ప్రజాశక్తి: ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు పంపిణీ ఎలా ఉంది?

వ్యవసాయాధికారి: ఉమ్మడి జిల్లాలోని మొత్తం 65మండలాల్లో చిత్తూరు 31, తిరుపతి 19, అన్నయమ్య 15 మండలాల్లో ఉన్న 946 రైతు భరోసా కేంద్రాలో చిత్తూరు 502, తిరుపతి 251, అన్నమయ్య 193 కేంద్రాల్లో వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభించాం. నాణ్యమైన విత్తనకాయలు పంపిణీ చేశాం.

ప్రజాశక్తి: విత్తనాలు, ఎరువుల పంపిణీ ఎంత పూర్తి చేశారు?

వ్యవసాయాధికారి: ఈ ఏడాది రాయితీపై 98,235 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనకాయులు, 11.52 క్వింటాల్ల పెసలు, 67,22,58 క్వింటాళ్ల పచ్చిరొట్ల విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.

ప్రజాశక్తి: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎన్ని ట్రాక్టర్లు పంపిణీ చేశారు?

వ్యవసాయాధికారి: ఉమ్మడి జిల్లాలో 947 రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతు సంఘాలకు ట్రాక్టర్లు పంపిణీ చేయడం జరిగింది. 13.61కోట్ల రాయితీ ద్వారా సిహెచ్‌సి గ్రూపులకు ఇవ్వడం జరిగింది. రాయితీ చిత్తూరు 7.05, తిరుపతి 4.24, అన్నమయ్య 2.3 కోట్లు ఇచ్చాము.

మురళికృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి

నేడు నగరపాలక కార్యాలయంలో

'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం (12.06.2023) ఉదయం 10.30 గంటల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలన్నారు. అన్ని వార్డు సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 08572-232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

క్రికెట్ విజేతగా రాయలసీమ లయన్స్

జర్నలిస్టు అవ్వాలనుకొని ఐపిఎస్ అయ్యా

ఫిట్‌నెస్‌పై దృష్టి సారించండి

కలంతో నిజాలు రాయండి

సమాజ పరిరక్షకులు కండి : డిఐజి

ప్రజాశక్తి- క్యాంపస్: రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణలో జర్నలిజం నాలుగో స్తంభంగా నిలిచిందని, తాను పవిత్రమైన జర్నలిస్టు కావాలనుకుని ఐపిఎస్‌ను అయ్యానని డిఐజి అవుల రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టు కాలేకపోయానన్న లోటు తనలో మిగిలిపోయిందని, అందుకే వారితో తనకు విడదీయరాని అనుబంధం ఏర్పడిందని చెప్పారు. ఎస్వీ యూనివర్సిటీ, వెటర్నరీ కళాశాల క్రీడా మైదానాల్లో ఆదివారం జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జోనల్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. 13 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాజర్నలిస్టులు ఈటోర్నమెంటులో పాల్గొన్నారు. టోర్నీ ఫైనల్స్‌లో కష్ణ గోదావరి ఫైటర్స్‌తో రాయలసీమ లయన్స్ జట్టు తలపడి విజేతగా నిలిచింది.

తిరుపతి వేదికగా నిర్వహించిన జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జోనల్స్ క్రికెట్ టోర్నీలో రాయలసీమ లయన్స్ జట్టు విజేతగా నిలిచింది. బహుమతుల ప్రధానోత్సవాలకు ముఖ్యఅతిథులుగా డిఐజి అవుల రమేష్‌రెడ్డి, తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, రమాదేవి ఆసుపత్రి అధినేత డాక్టర్ డి.బి.శశిధర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ సెక్రటరీ బాలచంద్రలు విచ్చేసి విజేతలకు బహుమతులను అందించారు. ఉదయం క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్‌వి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజారెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి, ఎస్వీయూ పిడి ప్రొఫెసర్ శివశంకర్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అతిథులందరూ కొంతసేపు బ్యాటింగ్, బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా డిఐజి అవుల రమేష్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం పని భక్తుడులో ఉండే జర్నలిస్టులు ఫిట్నెస్‌పై దష్టి సారించాలన్నారు. ఉత్తమ జర్నలిస్టులుగా రాణించాలంటే మానసిక, శారీరక దఢత్వం కలిగి ఉండాలన్నారు. ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంటుకు 13 జిల్లాల నుంచి జర్నలిస్టులంతా ఒకే వేద పైకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి, డాక్టర్ శశిధర్ రెడ్డి లు మాట్లాడుతూ జర్నలిస్టులు ఆరోగ్యంపై దష్టి సారించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదాన్ని ఎవరు విస్మరించవద్దని సూచించారు. జర్నలిస్టులంతా తరచూ ఇలా క్రీడల్లో కలవడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కష్ణంరాజు, కార్యదర్శి ఎం శివశంకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులిగోరు శ్రీనివాసులు, నెల్లూరు శ్రీనివాసులు, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం, మేనేజర్ విజయ్, రాష్ట్ర, జిల్లా కమిటీసభ్యులు, క్రీడజర్నలిస్టులు ఎ. సుదర్శనరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

టోర్నీ విజేత రాయలసీమ లయన్స్

జెసాబ్ రాష్ట్రస్థాయి జోనల్స్ క్రికెట్ టోర్నీ విజేతగా రాయలసీమ లయన్స్ జట్టు నిలిచింది. ముందుగా కోస్తా టైగర్స్ జట్టుపై రాయలసీమ లయన్స్ గెలిచి ఫైనల్స్‌కి చేరుకుంది. అలానే ఉత్తరాంధ్ర వారియర్స్‌పై కష్ణా గోదావరి (కేజిఎఫ్) ఫైటర్స్ గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్స్‌లో కేజిఎఫ్ ఫైటర్స్‌తో తలపడ్డ రాయలసీమ లయన్స్ ఘనవిజయం సాధించి విన్నర్గా టోర్నీ కప్పును గెలుచుకుంది.

యువతను మోసగించిన వైసిపి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-రామకుప్పం: ఎన్నికలలో గెలుపునకు వాగ్దానాలను చేసి వైసిపి రాష్ట్రంలోని యువతను మోసగించిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ధ్వజ మెత్తారు. ఆదివారం రామకుప్పం బిఎంఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన తెలుగు యువత చైతన్య సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తానని, అదేవిధంగా ఉపాధి కల్పనపై ప్రత్యేక దష్టి సారిస్తానని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన సీఎం జగన్ అధికారంలోకి రాగానే వాటిని పట్టించుకోలేదన్నారు. టిడిపి పాలనలో యువతకు ఉపాధి కల్పన, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతి, వివిధ కార్పొరేషన్లతో విరివిగా సబ్సిడీ రుణాలు అందిందని ఆయన గుర్తు చేశారు. టిడిపి ఎప్పుడూ యువకుల సంక్షేమానికి కషి చేస్తూనే ఉందన్నారు. మహానాడులో యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు రూ.3 వేల నిరుద్యోగ భతి అందిస్తామని చంద్రబాబు ప్రకటించడం, అవే కాకుండా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి, ఇంటింటికీ మంచినీటి కొళాయిల ఏర్పాటు, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించే పథకాలను తొలి ప్రణాళికగా చంద్రబాబు ప్రకటించారన్నారు. టిడిపి ఎప్పుడూ రాష్ట్ర అభివద్ధి, పేదల సంక్షేమంపైనే శ్రద్ధ చూపుతోందని తెలిపారు. పాలకులు అభివద్ధి సంక్షేమాన్ని విస్మరించి అవినీతి, అక్రమాలు, అరాచకాలు ధ్యేయంగా దుస్పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. యువకులు వైసీపీ దురాగతాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా టీడీపీ పాలనలో జరిగిన అభివద్ధి, సంక్షేమ పథకాల అమలును వివరించాలన్నారు. కుప్పంలో కాబోయే సీఎం చంద్రబాబుకు లక్ష మెజారిటీతో ఘన విజయం అందించేందుకు యువత, సీనియర్ నేతలతో కలిసి కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పత్రా నారాయణ చారి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ప్రధానకార్యదర్శి నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-వి.కోట: జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నైనార్ మధుబాల తెలిపారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం వేసవి గ్రంథాలయ శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 8 నుంచి జూన్ 11 వరకు ప్రతి గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించడంతో చక్కటి ఫలితాలు వచ్చాయన్నారు. విద్యార్థుల్లోని సజనాత్మకతను వెలికి తీసేందుకు పలు కార్యక్రమాలు గ్రంథాలయాలలో నిర్వహించారని, వాటిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు. స్థానికంగా దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ సహకారానికి తోడుగా గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కళాభారతి అధ్యక్షులు రఘుపతి, మహిళా పోలీస్ మహేశ్వరి, ఉపాధ్యాయులు వంశీ, పురుషోత్తం, జయరామయ్య, గ్రంథాలయ సిబ్బంది మహమ్మద్ వహాబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన దుర్యోధన వద

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మహాభారత యజ్ఞంలో దుర్యోధన వద ఘట్టం చూపరులను ఆకట్టుకుంది. ఆదివారం ఈ ఉత్సవాలలో చివరి రోజు దుర్యోధన వద ఘట్టంతో మహాభారతం ముగుస్తుంది. దుర్యోధనని గంగ మడుగులో దాక్కొని ఉండగా భీమసేనుడు నానా దుర్భాషలాడి బయటకు లాక్కొని వచ్చే ఘట్టం స్థానికులను ఎంతగానో ఆకర్షించింది. పాత్రధారులు తమ అభినయంతో ఇతిహాస పద్యాలతో చూపరులను సైతం కంటతడి పెట్టించే విధంగా రక్తి కట్టించారు. రాత్రి 7 గంటలకు అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. మాజీ సైనిక ఉద్యోగి బండి పరమేశ్వర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు, స్థానికులు పాల్గొని విజయవంతం చేశారు.

కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట వద్ద నిర్వహిస్తున్న

ద్రౌపది ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం దుర్యోధన వద చూపరులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి గ్రామ వీధులలో అమ్మవారి ఉత్సవ విగ్రహంతోపాటు శ్రీకష్ణ, భీమా, అర్జున, నకుల, సహదేవ ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఈ కార్యక్రమం పట్నం కాంతమ్మ, మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, జ్యోతి కోఆప్షన్ మెంబర్ కొల్లాగుంట ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాభారత ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండా ప్రవేశంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని శాంతి తులసిరామ్ ఆధ్వర్యంలో ఈ అగ్నిగుండ ప్రవేశం జరిగింది.

కాపు సంక్షేమ సేవ మండల అధ్యక్షులుగా నాగరాజు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ఎస్ ఆర్ పురం మండల కాపు సంక్షేమ సేవా అధ్యక్షులుగా గంగినేని నాగరాజును ఆంధ్ర ప్రదేశ్ కాపు సంక్షేమ సేవ ఎగ్జిక్యూటివ్ కమిటీ వ్యవస్థాపకులు చేగొండి హరి రామ జోగయ్య ఆదివారం నియామకం చేశారు. రాష్ట్ర కాపు సంక్షేమ సేవ ఆర్గనైజర్ సెక్రటరీ గోపి ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ బసవరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగినేని నాగరాజుకు కాపు సంక్షేమ సేవ మండల అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గంగినేని నాగ రాజు మాట్లాడుతూ బలిజ జాతి అభివద్ధికి సంక్షేమానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానని తెలిపారు. నామీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలను అందించిన రాష్ట్ర కాపు సంక్షేమ సేవ వ్యవస్థాపకులు చేగొండి హరి రామ జోగయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ గోపి, యువ సేవా అధ్యక్షులు ఆర్కాట్ కష్ణ ప్రసాద్ నాకు ఈ పదివి రావడానికి కషిచేసిన రాష్ట్ర జిల్లా సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన లక్ష్మీ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ కమ్మపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ధ్వజ అవరోహణంతో ముగిసినట్టు నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్ట, చిన్న శేష వాహన ఊరేగింపు, 108 కళాశాలతో అభిషేకం, శ్రీవారి రాయబార మహోత్సవం, కల్యాణోత్సవం, గరుడ వాహన ఊరేగింపు, చక్రస్నానం, పుష్పయాగం, విష్ణు సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలను చేపట్టి ఘనంగా నిర్వహించారు.

జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జగనన్న విద్యా కానుక కిట్లను తరలించినట్టు, పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

పుంగనూరులో వర్గపోరుతో ఆగిన ఉరుసు

ప్రజాశక్తి-పుంగనూరు: మతసామరస్యానికి ప్రతీకగా పుంగనూరు పట్టణంలో ఉరుసు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా గత కొన్ని ఏళ్లగా నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఏడాది వర్గ పోరుతో ఉరుసు కార్యక్రమాన్ని చేపట్టలేకపోయారని పట్టణంలో పలు రకాలుగా విమర్శలు వినిపిస్తున్నాయి. పుంగనూరు పట్టణంలో ఐక్యతకు ప్రతీక ఉరుసు నిర్వహిస్తున్న చరిత్ర ఉన్నది. రంజాన్ మాసం తర్వాత ఉరుసును నిర్వహించేవారు. అయితే ఉరుసు దర్గా కమిటీని నూతనంగా ఏర్పాటు చేయడంతో అందులో కమిటీ మెంబర్లందరూ ఒకే గ్రూపుకు చెందిన వారు ఉన్నారని పలువురు చెబుతున్నారు. గతంలో ఉన్న ఉరుసు కమిటీలో ఓ గ్రూపుకు చెందినవారు, అటు మరో గ్రూపుకు చెందినవారు రెండు గ్రూపులు కలిసి ఉండే వారిని పలు మైనార్టీ వర్గాలు తెలిపారు. ప్రస్తుతం ఏర్పడిన నూతన కమిటీలో ఒకే గ్రూపుకు చెందినవారు ఉరుసు కమిటీ సభ్యులుగా ఉన్నారని దీంతో కొంతమేర వివాదాలతో ఈ ఏడాది ఉరుసు కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయారు. దీంతో పట్టణంలో ఉరుసుపై మైనార్టీ నేతల చర్చ నడుస్తుంది. మూడు రోజులపాటు జరిగే ఉరుసు కార్యక్రమం అత్యంత వైభవంగా స్థానిక నానాస పేట కళాశాల గ్రౌండ్లో నిర్వహిస్తారు. గతంలో ఉన్న ఉరుసు కమిటీలో మెజారిటీ సభ్యులు ఒకే గ్రూపుకు చెందిన వారిని ప్రస్తుతం నూతన కమిటీలో కమిటీ సభ్యులందరూ మరొక గ్రూపుకు చెందిన వారని దీంతో ఇరు వర్గాల మధ్య పొంతన కుదరకపోవడంతో ఉరుసు కార్యక్రమం నిర్వహించలేకపోయారని చర్చ పట్టణంలో నడుస్తుంది. దర్గా ఉరుసు కార్యక్రమాలలో కూడా వర్గ పోరు లేకుండా ఉండాలని పలువురు చర్చించుకోవడం విశేషం.

ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవంపై చిత్రకళా స్పందన

ప్రజాశక్తి-యాదమరి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ట్ మాస్టర్ కె.దామోదరాచారి ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు సందేశాత్మక చిత్రాలను రూపొందించారు. వేసవి సెలవుల తరువాత పాఠశాల సోమవారం పునః ప్రారంభం కానున్న తరుణంలో ప్రభుత్వం విద్యార్థులకు టెక్స్, నోట్ బుక్స్, బెల్ట్, బ్యాగ్, యూనిఫాం, రాగి జావ, మధ్యాహ్నం భోజనం మొదలైనవి అందించి అందరికీ చదువుకునే అవకాశం కలిపిస్తోంది.

పగిలిన స్వప్నాలు: విరిగిన పలక, చెదరిన కల, ఆడుతూ పాడుతూ చదువుకోవలసిన బాల్యం కాస్తా బలి పశువుగా మారిన వైనం. వెట్టిచాకిరి రక్కసి కోరల్లో చిక్కి అలమటించే ఘోరం, దారుణం కళ్ళకు కట్టినట్లు చూపించే చిత్రం.

నిరక్షరాస్య విష సర్పపు కోరల్లో...: వేలు ముద్రల నరక పర్వంలో నిరక్షరాస్య విష సర్పపు కోరల్లో ప్రపంచం చిక్కు కొని విలవిలలాడుతోంది. హదయ వికాసంతో విద్య అనే చక్రంతో ఖండించి విద్యావంతులుగా సౌభాగ్యం పొందవచ్చునని చాటి చెప్పే చిత్రం.

ఘనంగా పెద్దపులి గంగమ్మ శిరస్సు మెరవణి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని నెల్లిపట్లలో శనివారం రాత్రి ఘనంగా శ్రీ పెద్దపులి గంగమ్మ శిరస్సు మెరవణి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పొంగళ్ళు, దీవులు, దీపారాధన కార్యక్రమాలను మహిళలు భక్తి శ్రద్ధలతో చేపట్టారు. అనంతరం రాత్రి 2 గంటలకు అమ్మవారి శిరస్సును సర్వాంగ సుందరంగా పుష్పాలంకరణ, విద్యుత్ దీపాల అలంకరణతో తీర్చి పలు సాంస్కతిక కార్యక్రమాలు, డప్పువాయిద్యాలు, బాణాసంచాలు, భక్తుల కోలాహలంతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అడుగడుగునా మంగళ హారతులు పట్టి తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారి శిరస్సును ఆదివారం గ్రామ పొలిమేరల వద్ద ప్రతిష్ఠించారు. భక్తులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి విశ్వరూప దర్శనాన్ని సందర్శించి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహిళలు ఉదయం పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. దీపారాధన భక్తులకు కనువిందు చేసాయి. ఈ గ్రామంలోని రెండు సామాజిక వర్గాలు విడివిడిగా గంగజాతర చాలా కాలంగా నిర్వహించారు. ఈ విడత రెండు సామాజికవర్గాలు సంయుక్తంగా జాతర నిర్వహించడం విశేషం.

మోహిత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం



ప్రజాశక్తి-పాకాల: చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాకాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ప్రతి ఇంట్లో మోహిత్ రెడ్డిని పరిచయం చేయాలని.. ప్రజలకు దగ్గరగా ఉన్నపుడే నాయకునిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి పంచాయతీకి రూ.2 కోట్లు తక్కువ లేకుండా కేటాయించడం జరిగిందని, అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలు, తుడా అభివద్ధి పనులతో ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లగలిగే సామర్థ్యం ఉందని.. నాలుగేళ్ల పాటు గ్రామాల్లో మనం చేసిన అభివద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. హెల్త్ చెకప్‌ల అనంతరం రిపోర్ట్‌ల మేరకు అంతటా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తామని... ఇప్పటికే చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడ పెళ్లి జరిగినా పెళ్లి కానుకలను పంపుతున్నామని తెలిపారు. మార్కెట్‌లో ఉచితంగా క్రయ విక్రయాలు సాగించే వెసులుబాటు కల్పించామని, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునే విషయంలో ప్రయత్నలోపం లేకుండా కషి చేస్తున్నామన్నారు. కులమత, రాజకీయ పార్టీలకు అతీతంగా చేసిన సేవలను ప్రతిఒక్కరూ గుర్తిస్తారని తెలిపారు. ప్రజలందరూ బాగుండాలని ఆదాయంలో 75శాతం ఖర్చు చేస్తున్నానని సూచించారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా గంగజాతర వేడుకలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం ఎస్వీపురం పంచాయతీ కేఆర్ కొటాల గ్రామంలో గంగజాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల సర్వసభ్య సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగునని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ హరిప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సర్వ సభ సమావేశంలో చర్చించిన విషయాలపై సమగ్ర సమాచారంతో సమావేశానికి రావాలని తెలిపారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసి, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నామినేట్ పోస్టులు పొందినవారు సమావేశానికి హాజరై, మండల అభివృద్ధికి చర్చించి మండలాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నారు.

పలువురి అభినందనలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రముఖ జ్యోతిష్యులు, రాష్ట్ర నంది అవార్డు గ్రహీత చక్రధర్ సిద్ధాంతికి డాక్టరేట్‌ను ఢిల్లీలో ఆదివారం ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన జ్యోతిష్య పరమైన అవార్డు సైతం పొందారు. ఆయన వెదురుకుప్పం మండలం గొడుగుచింత నివాసి కావడం మనందరికీ గర్వకారణమని గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా స్నేహితులు, పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూత్ మీటింగ్

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయంలో సోమవారం ఉపాధి అవకాశాలే లక్ష్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు యూత్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ఏపీఎం శివ ఆదివారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివి 19 సంవత్సరాల పైబడి 28 సంవత్సరాలలోపు వయసు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని, యూత్ మీటింగ్లో ఎంపిక చేసిన వారికి ఉచిత శిక్షణ ఇప్పించి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జాబ్ కోఆర్డినేటర్ రెడ్డమ్మ 9676180056 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రోడ్డుపైనే రాళ్లు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో శ్రీనివాస తేజ ప్రైవేట్ పాఠశాల మార్గంలో రోడ్డుపైనే రాళ్లను కుప్పలుగా పడేస్తున్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని.. లేకుంటే ప్రజలు ప్రమాదాల బారిన పడనున్నారని స్థానికులు కోరుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉమ్మడి జిల్లాలకు చెందిన కరణం, కరిననిగర్ కులానికి చెందిన విద్యార్థులు నగదు ప్రోత్సాహకాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కరుణిగర్ అభ్యుదయ సంఘం కార్యదర్శి రమణన్ ఆదివారం తెలిపారు. ఎంబీబీఎస్, బీడీఎస్, అగ్రికల్చర్, బీఎస్సీ, బీటెక్, వెటర్నరీ కోర్సులు చేస్తున్న వారు ఈ నెల 20వ తేదీ లోపు కుల ధ్రువీకరణపత్రం, మార్కు లిస్టు, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డులతో స్థానిక శివజ్యోతినగర్‌లోని తమ కార్యాలయాన్ని పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 984950 7843ని సంప్రదించాలని కోరారు.

శ్మశాన వాటికకు దారి కల్పించండి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త ఇండ్లు, వడ్డి ఇండ్లు గ్రామాల ప్రజలు తరతరాలుగా ఉన్న శ్మశాన వాటికకు నూతనంగా నిర్మిస్తున్న హైవే రోడ్డు అడ్డు కావడంతో రెండు గ్రామాల ప్రజలు మరణించిన తర్వాత ప్రశాంతంగా కుటుంబ సభ్యులు ఖననం చేయడం ఇబ్బందిగా మారుతుందని, నూతనంగా నిర్మిస్తున్న హైవే రోడ్డు పనుల వద్దకు రెండు గ్రామాల ప్రజలు ఆదివారం చేరుకున్నారు. శ్మశాన వాటికకు దారి వేసేవరకు హైవే రోడ్డు పనులు అడ్డుకుంటామని గ్రామస్తులు తెలపడంతో అక్కడికి చేరుకున్న అధికారి తహశీల్దార్‌ను చరవాణిలో విచారణ కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడి శ్మశాన వాటికకు దారి కల్పించేలా చర్యలు చేపడుతామని తహశీల్దార్ హామీ ఇవ్వడం జరిగింది. దీన్ని గమనించిన గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఉత్తరం వైపు 200 మందికి పైగా రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే అటువైపే వెళుతున్న గడ్డ ఇండ్లు, శెట్టిపల్లి గ్రామానికి ఈ దారి వెంటే వెళ్లాల్సి వస్తుంది. ఇది గమనించుకొని ఉన్నత అధికారులు వెంటనే దారి సౌకర్యం కల్పించాలని తెలియపరిచారు. తహశీల్దార్‌తో చరవాణి ద్వారా మాట్లాడిన విషయం తెలుసుకొని రెండు గ్రామాల ప్రజలు వెనుదిరిగి గ్రామానికి చేరుకున్నారు. శ్మశాన వాటికకు దారి కల్పించకపోతే తహశీల్దార్ ఆఫీసును ముట్టడిస్తామని రైతులు, గ్రామ ప్రజలు హెచ్చరించారు. ఇకనైనా అధికారులు స్పందించి శ్మశాన వాటికకు దారి కల్పించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

వైసిపి కార్యకర్త కుమారుడు మృతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని శివాడి గ్రామంలో వైసిపి కార్యకర్త సూసరాజ్ కుమారుడు ఆల్ఫాన్స్ ఆదివారం మృతి చెందారు. స్థానిక నాయకులు ఏఎంసీ డైరెక్టర్ సురేష్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెంకటే గౌడకు తెలియజేశారు. ఆయన సూచన మేరకు స్థానిక నాయకులు వైస్ ఎంపీపీ జీడీ బాబు ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని స్థానిక వైసిపి నాయకులు భరోసాను ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు ధనంజయ రెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఐక్యవేదిక సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని సమ్మేళన సభ ఆహ్వాన కమిటీ ఛైర్మన్ కల్లూరి నాగరాజు గౌడ్ ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరులో ఈనెల 12వ తేదీ ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహిస్తున్నామని.. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మెరుగు నాగార్జున, చెల్లుబోయిన వేణు గోపాలకష్ణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, మైనారిటీలు అధిక సంఖ్యలో హాజరై ఎదుర్కొంటున్న సమస్యలను తెలపాలన్నారు. సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ హాజరు కావాలని తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి మీనాకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖాధికారి తిరుమలరాజు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని తెలిపారు. అనంతరం 35 రోజుల పాటు శిక్షణ పొందిన పిల్లలకు ఎంఈవో తిరుమలరాజు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో శంకరయ్య, సుధ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ సభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: తిరుపతిలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగే సభలను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తిరుపతిలోని రామ తులసి కళ్యాణ మండపంలో జరిగే బహిరంగ సభకు సత్యవేడు నియోజకవర్గంలోని ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీ, బిల్డింగ్ వర్కర్స్, గ్రీన్ అంబాసిడర్లు, ఆటో, ఇతర అసంఘటిత కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-ఓజిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మండలంలోని అత్తివరం సచివాలయం పరిధిలోని అత్తివరం, కారూరు గ్రామాల్లో సర్పంచ్ సాలి రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని ప్రతి గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుందాం సహకార సంఘం మాజీ అధ్యక్షులు కనుమూరు గోపాల్ రెడ్డి, వైసీపీ మాజీ మండల కన్వీనర్ జరుగుమల్లి బాబురెడ్డి, జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా లారీ యూనియన్ వేడుకలు

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద రేణిగుంట లారీ సప్లయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు గణపతి రాయల్ మాట్లాడుతూ తాము రేణిగుంటలో యూనియన్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో చాలా ఆనందంగా ఉందన్నారు. యూనియన్ అభివద్ధి కోసం తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, యూనియన్‌లోని సభ్యులకు ఏ సమస్యలు వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా రెడ్డి ప్రకాష్, హనీఫ్, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాము, జయ, చంద్రబాబు, సెక్రటరీలు లక్ష్మీనారాయణ, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.